


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
సెప్టెంబరు 27, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 5 | వెల 4/-


## మీకెంత చేసినా తక్కువే..

# సమస్యలన్నీ పరిష్కరిస్తా



### నవంబరులో వచ్చి ల్యాప్‌టాప్‌లు అందజేస్తా

### బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థులతో మంత్రి కేటీఆర్

బాసర, సెప్టెంబరు 26: సమస్యల పరిష్కారం కోసం బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థులు చేసిన ఆందోళన అదిరిందని మంత్రి కేటీఆర్ అన్నారు. రాజకీయాలకు తావు లేకుండా విద్యార్థులు చేసిన ఆందోళన తనకు నచ్చిందని చెప్పారు. 'మీరు ఎంచుకున్న పద్ధతి మహాత్మా గాంధీ బ్రిటిష్ వారిపై చేసిన పోరాటంలా.. స్ఫూర్తిదాయకంగా ఉంది' అని కేటీఆర్ విద్యార్థులతో అన్నారు. ప్రభుత్వ దృష్టిని ఆకర్షించడానికి రేయింబవళ్లు, వర్షంలోనూ చేపట్టిన నిరసన తననెంతగానో ఆకర్షించిందని.. విద్యార్థులకు ఎంత చేసినా తక్కువేనని చెప్పారు. సోమవారం మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, ఇంద్రకరణ్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి బాసరలోని ఆర్జీయూకేటీ ట్రిపుల్ ఐటీ క్యాంప్‌సను కేటీఆర్ సందర్శించారు. తొలుత విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం వారితో మాట్లాడి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. సమస్యలు అపరిష్కృతంగా ఉన్నప్పుడు ప్రజాస్వామికంగా నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని చెప్పారు. 33 జిల్లాల్లో పదో తరగతి టాపర్స్ ఎంపికయ్యే ట్రిపుల్ ఐటీకి చాలా ప్రాముఖ్యత ఉందన్నారు. కానీ, ఇక్కడ ఆశించిన స్థాయిలో వసతులు లేకపోవడంతోపాటు కరోనా వల్ల కూడా కొన్ని సమస్యలు ఏర్పడ్డాయని తెలిపారు. ఎన్ఐటీ, ఐఐటీలకు దీటుగా ట్రిపుల్ ఐటీని తయారు చేస్తామని స్పష్టం చేశారు. ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు ఎంత చేసినా తక్కువేనని, వర్సిటీలో నెలకొన్న సమస్యలన్నీ పరిష్కరించాలని, కొత్త సౌకర్యాలు కూడా కల్పించాలని సీఎం కేసీఆర్ తనతో చెప్పారని కేటీఆర్ తెలిపారు. ఉద్యోగాల కోసం చదవకుండా స్వతహాగా పది మందికి ఉద్యోగాలు కల్పించే స్థాయికి చేరేలా విద్యార్థులు ఎదగాలని కేటీఆర్ సూచించారు. ట్రిపుల్ ఐటీలో కూడా మినీ టీ హబ్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. దానికి అవసరమైన ఏర్పాట్లన్నీ తానే చూసుకుంటానని వీసీతో చెప్పారు. ఇన్నోవేషన్ వారోత్సవాలు నిర్వహించాలన్నారు. ఇకపై ఆర్నెల్లకోసారి ట్రిపుల్ ఐటీకి వస్తానని తెలిపారు.

**ట్రిపుల్ ఐటీకి వరాలు..**

ట్రిపుల్ ఐటీపై కేటీఆర్ వరాల జల్లు కురిపించారు. స్టేడియం నిర్మాణానికి రూ.3 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. నవంబరులోపు విద్యార్థులందరికీ ల్యాప్‌టాప్‌లు అందజేస్తామన్నారు. 1000 కంప్యూటర్లతో ఆధునిక డిజిటల్ ల్యాబ్‌ను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. అదనంగా 50 అధునాతన తరగతి గదులతో పాటు ఆధునిక ఫర్నీచర్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. విద్యార్థులు కోరినట్లుగా మెస్ టెండర్లను కొత్తగా పిలిచామని.. పెద్దగా స్పందన రాలేదని చెప్పారు. త్వరలోనే మరోసారి టెండర్లను పిలుస్తామన్నారు. తాను కూడా హాస్టల్‌లో చదువుకున్న వాడినేనని.. హాస్టళ్లలోని సమస్యలన్నీ తెలుసని చెప్పారు. సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

**బుల్డోజర్ ప్రభుత్వం దేశానికే సిగ్గుచేటు: కేటీఆర్**

హైదరాబాద్: బుల్డోజర్ల ప్రభుత్వం అంతర్జాతీయ స్థాయిలో దేశానికే సిగ్గుచేటని మంత్రి కేటీఆర్ అన్నారు. 2022 నాటికి బుల్లెట్ రైలు తెస్తామని వాగ్దానం చేసిన ప్రభుత్వం.. బుల్డోజర్లను తీసుకొచ్చిందని సోమవారం ట్విటర్‌లో విమర్శించారు.'భారత్‌లో బుల్డోజర్లు ముస్లింల అణచివేతకు గుర్తు' గా నిలుస్తున్నాయంటూ 'న్యూయార్క్ టైమ్స్' కథనాన్ని ఉటంకిస్తూ మంత్రి ఈ ట్వీట్ చేశారు.



## హైదరాబాద్‌లో కుండపోత

### 3 రోజుల తర్వాత దంచిన వాన

### సాయంత్రం భారీగా ట్రాఫిక్ జామ్

### గోషామహల్‌లో 9.2 సెం.మీ.

హైదరాబాద్ : హైదరాబాద్‌లో సోమవారం సాయంత్రం కుండపోత వాన కురిసింది. మూడు రోజులుపాటు గ్యాప్ ఇచ్చిన వరుణుడు, సాయంత్రం ఒక్కసారిగా విరుచుకుపడ్డాడు. మధ్యాహ్నం దాకా ఎండ దంచి కొట్టగా, సాయంత్రం ఐదింటి వరకు వాతావరణం మారింది. ఆకాశంలో కారు మబ్బులు కమ్మాయి. సాయంత్రం 6 గంటలకు చిరుజల్లులతో మొదలైన వర్షం.. ఒక్కసారిగా కుంభవృష్టికి చేరుకున్నది. ఉద్యోగులు, కార్మికులు ఆఫీసుల నుంచి ఇండ్లకు వెళ్లే సమయం కావడంతో హైదరాబాద్ నగర రోడ్లపై భారీగా ట్రాఫిక్ స్తంభించింది. బల్దియా, ట్రాఫిక్ పోలీసులు వెంటనే రంగంలోకి పలు లోతట్టు ప్రాంతాల్లో ట్రాఫిక్ క్లియర్ చేశారు. సోమవారం ఉదయం 8.30 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు నగరంలోని గోషామహల్ సర్కిల్‌లో అత్యధికంగా 9.2 సెంటీమీటర్ల వాన కురిసింది. గన్‌ఫౌండ్రీ 8.6, మెహదీపట్నం 8.3, ఖైరతాబాద్ 7.5, సరూర్‌నగర్ 7.2, రాజేంద్రనగర్ 6.4, హిమాయత్‌నగర్ 6.3, ఆసిఫ్‌నగర్ 6.2 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఎర్రగడ్డ, మూసాపేట్, ఫతేనగర్, బల్కంపేట్‌లోనూ పడిన వర్షంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

**మూడురోజులు మోస్తరు వర్షాలు**

రాష్ట్రంలో రాగల మూడురోజులపాటు తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశమున్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్ర సంచాలకులు డాక్టర్ నాగరత్న సోమవారం తెలిపారు. ఆదివారం పశ్చిమ మధ్య బంగాళాఖాతంతోపాటు దాని పరిసర ప్రాంతాల్లో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం కొనసాగుతున్నదని పేర్కొన్నారు. ప్రస్తుతం సగటు సముద్రమట్టానికి 4.5 కిలోమీటర్ల ఎత్తు వరకు వ్యాపించిందని చెప్పారు. ఉత్తర, వాయవ్య దిశల నుంచి తెలంగాణ వైపు గాలులు బలంగా వీస్తున్నాయని వెల్లడించారు. మంగళ, బుధ, గురువారాల్లో రాష్ట్రంలో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు పడతాయని వివరించారు. హైదరాబాద్‌లో ఆకాశం మేఘావృతమై ఉంటుందని తెలిపారు.

## ఇటు విమర్శలు.. ఆటు కాపీలు

### కేంద్రంపై హరీశ్‌రావు ఆగ్రహం



సిద్దిపేట, సెప్టెంబర్ 26 : తెలంగాణ పథకాలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కాపీ కొడుతున్నదని ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. తెలంగాణ అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఆ పార్టీ నేతలు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ రెండు నాల్కల ధోరణికి కేంద్రం కాపీ కొడుతున్న పథకాలే నిదర్శనమని వివరించారు. సోమవారం ఆయన సిద్దిపేటలో చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంతోపాటు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. సిద్దిపేట రంగనాయకసాగర్ వద్ద రామంచ శివారులో హైదరాబాద్ ఎగ్జిబిషన్ సొసైటీ స్థాపించనున్న రంగనాయకస్వామి బీ ఫార్మసీ కళాశాల భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఆయా కార్యక్రమాల్లో హరీశ్‌రావు మాట్లాడుతూ.. కేంద్ర మంత్రులు తెలంగాణకు వచ్చి మన పథకాలు, మన పాలనపై విమర్శలు చేస్తారని, తీరా ఢిల్లీ వెళ్లాక మన పథకాలనే కాపీ కొడుతున్నారని ఎద్దేవా చేశారు. సీఎం కేసీఆర్ చేపట్టిన మిషన్ భగీరథ పథకాన్ని హర్‌ఘర్ జల్ పేరిట, చెరువుల బాగు కోసం ఉద్దేశించిన మిషన్ కాకతీయ పథకాన్ని 'అమృత్ సరోవర్' పేరిట, రైతుబంధును పీఎం కిసాన్ పేరిట కేంద్రం కాపీ కొట్టిందని తెలిపారు. మూగజీవాలను కాపాడాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం 1962 పేరిట 120 అంబులెన్స్‌లను ఏర్పాటు చేస్తే దానిని కూడా కేంద్రం దేశమంతా అమలు చేస్తున్నదని చెప్పారు.








## చాకలి ఐలమ్మ జీవితాన్ని పాఠ్యాంశంగా చేర్చాలి

### బీసీ రాజ్యాధికార సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ బత్తుల శ్రీధర్ యాదవ్

వార్త మిర్రర్ ప్రతినిధి : చాకలి ఐలమ్మ జీవిత స్ఫూర్తిని నేటి తరాలకు తెలియజేయడానికి, ఆమె జీవితాన్ని విద్యార్థులకు పాఠ్యాంశంగా చేర్చాలని బీసీ రాజ్యాధికార సాధన సమితి కన్వీనర్ బత్తుల శ్రీధర్ యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర రజక సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన, చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బద్దుల శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ... చాకలి ఐలమ్మ ఒక సామాజిక వర్గ ప్రతినిధి కాదని, సంబాండవర్గాల ప్రతినిధి అని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ జీవితం, నేటితరం మహిళలకు స్ఫూర్తిదాయకమని వెల్లడించారు. చాకలి ఐలమ్మ జీవిత చరిత్రను ప్రజలకు తెలియజేయడానికి గ్రామ గ్రామాన ప్రభుత్వమే ఆమె విగ్రహాలను ఏర్పాటు చేయడంతో పాటు, అధికారికంగా జయంతి వర్ధంతి వేడుకలను నిర్వహించాలని బద్దుల శ్రీధర్ యాదవ్ డిమాండ్ చేశారు.


## ఆహ్వానం

వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

వార్త మిర్రర్ తెలుగు డిజిటల్ పత్రికలో

పనిచేయడానికి జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.

మండల కేంద్రాలలో పనిచేయడానికి

కంట్రీ బ్యూటర్లు కావలెను. ఆసక్తి ఉన్నవారు.

సంప్రదించండి

ఉప్పల వెంకటేష్, నెట్ వర్క్ ఇంచార్జీ

9199492224 50



## జిల్లేల గ్రామంలో ఆసరా పింఛన్ కార్డులు మహిళలకు చీరలు పంపిణీ చేసిన ఉప సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు గుమ్మకొండ రాజు

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 26 : కల్వకుర్తి నియోజకవర్గం జిల్లాల గ్రామంలో దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని జిల్లెల్ల గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం ఉదయం అర్హులైన లబ్ధిదారులకు ఆసరా పింఛన్ కార్డులను, మహిళలకు చీరలను పంపిణీ చేస్తున్న జిల్లెల్ల గ్రామ సర్పంచ్ ఎముక జంగయ్య. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ జి .రాజు, ఎంపిటిసి శోభాశేఖర్ రెడ్డి, సెక్రటరీ ఇ. ఇందిరా, మాజీ ఉపసర్పంచ్ పి.పాండు గౌడ్ , వార్డు మెంబర్లు కే. రవిగౌడ్, ఆప్షన్ నెంబర్ బాల్ జంగయ్య, టిఆర్ఎస్ పార్టీ నాయకులు జి. మహేందర్, ముత్యాల రమేష్ ,నరేష్ ,బాల్ జంగయ్య, ఏ.ఆంజనేయులు, ఇదమయ్యా ,రామస్వామి, సి. వెంకటమ్మ, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన తెరసా పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 26 : రంగారెడ్డి జిల్లా మాడ్గుల్ మండలం కొలుకులపల్లి గ్రామనికి చెందిన పుప్పాల యాదగిరి తండ్రి వెంకటయ్య ఇటీవలే రోడ్డు ప్రమాదం జరిగి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి సోమవారం రోజు బాధిత కుటుంబాన్ని పరామర్శించి 5000/? ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ సురమల్ల సుభాష్, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బట్టు భూపతిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చిలక రాజు జంగయ్య, మట్టపాండు, టిఆర్ఎస్ యువ నాయకులు రాజ వర్ధన్ రెడ్డి, మున్నా నాయక్, శివ శ్రీకాంత్, రెడ్డిమోని మహేష్, పవన్ కుమార్, పడాల అబి, పడాల శివ, నాగిళ్ల మధు, పడాల కుమార్, పోలే శేఖర్, కొమ్ము రవికుమార్, హాజీ భాష తదితరులు పాల్గొన్నారు



## చుక్క పూర్ గ్రామంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

### అమంగల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 26 : తలకొండపల్లి మండల రంగారెడ్డి జిల్లా చుక్కాపూర్ గ్రామపంచాయతీలోని చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఆమనగల్ మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరి కృష్ణమ్మ, ఉప సర్పంచ్ జక్కు శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ వెంకట్ రెడ్డి ,రైతు గ్రామ కమిటీ అధ్యక్షుడు గుమకొండ మల్ రెడ్డి, వార్డ్ నెంబర్ శ్రీను, నాయకులు కళ్ళు రాజేశ్వర్ రెడ్డి ,పాండురంగ రెడ్డి, నాగులు, నారాయణ, దశరతం, మాధవ చారి, భిక్షపాతి, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు



## చుక్క పూర్ గ్రామంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

### అమంగల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 26 : తలకొండపల్లి మండల రంగారెడ్డి జిల్లా చుక్కాపూర్ గ్రామపంచాయతీలోని చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఆమనగల్ మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరి కృష్ణమ్మ, ఉప సర్పంచ్ జక్కు శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ వెంకట్ రెడ్డి ,రైతు గ్రామ కమిటీ అధ్యక్షుడు గుమకొండ మల్ రెడ్డి, వార్డ్ నెంబర్ శ్రీను, నాయకులు కళ్ళు రాజేశ్వర్ రెడ్డి ,పాండురంగ రెడ్డి, నాగులు, నారాయణ, దశరతం, మాధవ చారి, భిక్షపాతి, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు

# పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన జడ్పిటిసి దశరథ నాయక్

### ఆర్థిక సాయం అందించిన రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్



వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 26 : రంగారెడ్డి జిల్లా కర్తాల్ మండలం గానుగుమర్ల గ్రామం మృతుడి కుటుంబానికి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000/ రూపాయల ఆర్థిక సాయం కడ్తాల్ మండలంలోని గానుగుమర్ల గ్రామపంచాయతీలో నిన్న (ఆదివారం) సాయంత్రం నాలుగు గంటలకు ననావత్ లక్ష్మ మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటీ జిల్లా సభ్యులు, కడ్తాల్ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ ఉదయాన్నే గానుగుమర్ల చేరుకొని లక్ష్మ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం లక్ష్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తదుపరి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా లక్ష్మ కుటుంబ సభ్యులకు 5000/ వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సేవ్య నాయక్, వార్డు సభ్యులు శీను, శంకర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు పాండు, నాయకులు రూప్సింగ్, టిక్ లాల్, భిక్య, జాన్యా, నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# పూర్తి ఇండ్ల నిర్మాణానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చేయూత

### జడ్పిటిసి ఉప్పల వెంకటేష్



వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 26 : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం గ్రామము ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా నిరుపేద కుటుంబానికి చెందిన 1) బోర్ర అనసూయ భర్త పేరు రాములు ఇంటి స్లాబ్ కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ స్థానిక జడ్పిటిసి వెంకటేష్ అన్నగారు తన ట్రస్ట్ ద్వారా సిమెంట్ సీకులు ఇప్పించడం జరిగింది నిరుపేద కుటుంబానికి చెందిన బోర్ర అనసూయ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్.ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లలిత జ్యోతయ్యా నాయకులు డేవిడ్ , మాజీ సింగల్ విండో డైరెక్టర్ రాములు నాయక్ , మాజీ వార్డు సభ్యులు చంద్రయ్య కాలూరి నరసింహ మల్లేష్ యాదయ్య సత్తయ్య మైసయ్య తదితరులు పాల్గొన్నారు

# నాటి తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత, చిట్యాల (చాకలి) ఐలమ్మ, బహుజన ఆత్మగౌరవానికి ప్రతీక

### మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్.



యాదాద్రి వార్త మిర్రర్ : చౌటుప్పల్ మండలం ఎస్ లింగోటం గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమెకు నివాళు లర్పించారు. మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు, ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయని, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన తెగువ, పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని చాటి చెప్పాయని అన్నారు. తెలంగాణ మట్టిలోనే పోరాటతత్వముందని చెప్పడానికి ఐలమ్మ జీవితమే నిదర్శనమని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా జడ్పీ చైర్ పర్సన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు శికిలమెట్ల శ్రీహరి యాదాద్రి భువనగిరి జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు కొండ గిరి గౌడ్ టిఆర్ఎస్ నాయకులు ఉప్పు కృష్ణ చౌటుప్పల్ మండల ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బతుకమ్మ చీరలను దమ్ముంటే కేసీఆర్, మంత్రుల కుటుంబ సభ్యులు కట్టుకుంటారా

### సవాల్ విసిరిన భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి



యాదాద్రి వార్త మిర్రర్ : భువనగిరియాదాద్రి జిల్లా చిన్నకందుకూర్ గ్రామం యాదగిరిగుట్ట మండలంలో వీర నారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా గ్రామంలో విగ్రహాన్ని ఆవిష్కరించిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు. ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ రీఛార్జ్. బీర్ల ఐయిలయ్య భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ వెట్టిచాకిరి విముక్తి కోసం వీరోచితంగా పోరాడిన ధైర్యశాలి చాకలి అయిలమ్మ ఎన్నో ఆకాంక్షలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ప్రజల కలలు కలలుగానే మిగిలిపోయాయి అన్నారు.అన్నివర్గాల ప్రజలకు అన్యాయం జరిగింది. చాకలి అయిలమ్మ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలి.

#### తెలంగాణ కోసం మంత్రి పదవినే త్యాగం చేశా

రూ.90 బతుకమ్మ చీరలిచ్చి మహిళలను కేసీఆర్ అవమానిస్తున్నడు అని అన్నారు. కమ్యూనిటీ హాల్(రజక భవనం) కోసం సొంతంగా రూ.5 లక్షలు ఇస్తా. కేబినెట్ లో బడుగు బలహీన వర్గాలకు అన్యాయం జరిగింది.బతుకమ్మ చీరలను దమ్ముంటే కేసీఆర్ కుటుంబ సభ్యులు, మంత్రుల కుటుంబ సభ్యులు కట్టుకుంటారా.? ప్రశ్నించడం ప్రతిపక్షాల నైతిక బాధ్యత అని అన్నారు

# ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలి: జిల్లెల్ల గ్రామ సర్పంచ్ ఎముక జంగయ్య



తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో వీరనారీమని చాకలి ఐలమ్మ తెగువ మరువలేనిదని జిల్లెల్ల గ్రామ సర్పంచ్ ఎముక జంగయ్య అన్నారు. చాకలి ఐలమ్మ 127 వ అధ్యాయం తిని పురస్కరించుకొని జిల్లెల్ల గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎముక జంగయ్య మాట్లాడుతూ భూమి కోసం ,భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం ఆమె చేసిన పోరాటం చరిత్ర పుటల్లో లిఖించదగిందన్నారు. ఆమె నింపిన స్ఫూర్తి యువతకు ఆదర్శప్రాయమని, పోరాడితే పోయేదేమీ లేదు అన్న సూక్తి ఆమె గుర్తు చేసిందన్నారు. జాగిర్ధర్ , జమిందార్ భూస్వాములు, రజాకారులను తన ధీరత్వంతో గడకడలాడించిన వీరవనిత అని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమె చేసిన పోరాటాన్ని గురించి గుర్తించి అధికారికంగా జయంతి ఉత్సవాల నిర్వహించడం అభినందనీయమన్నారు అలాగే ఆమె విగ్రహాన్ని ట్యాంకుబండపై ఏర్పాటు చేసి, రాష్ట్రంలోని యూనివర్సిటీకి ఐలమ్మ యూనివర్సిటీగా నామకరణం చేయాలని, అలాగే హైదరాబాదులోని ఐలమ్మ స్మారక భవనాన్ని ఏర్పాటు చేసి ఆమె జీవిత విశేషాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం ఉపసర్పంచ్ జి రాజు మాట్లాడుతూ ఆమె నిరుపేద కుటుంబంలో జన్మించి భూస్వాములకు ఎదుగుదిరిగి వందలాది ఎకరాలను పంచిన ఘనత ఆమెకే దక్కిందన్నారు. తెలంగాణ సాయుధ రైతన్న పోరాటం చరిత్ర పుటల్లో లిఖించదగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి శోభాశేకర్ రెడ్డి, సెక్రెటరీ ఈ.ఇందిరా, మాజీ ఉప సర్పంచ్ పి. పాండు గౌడ్, వార్డు మెంబర్లు కే. రవిగౌడ్ , ఆంజనేయులు, కోశాధికారి బాల్ జంగయ్య, టిఆర్ఎస్ పార్టీ నాయకులు జి. మహేంద్ర, ముత్యాల రమేష్, ముక్తాల బాల్ జంగయ్య, ముత్యాల నరేష్ , రజక సంఘం గౌరవ అధ్యక్షులు దశరథం ముత్యాలు, ఉపాధ్యక్షుడు ఎముక మహేష్, శ్రీహరి, ప్రధాన కార్యదర్శి ఇదమయ్యా, కోశాధికారి ఎముక ఆంజనేయులు, రామస్వామి సింహాద్రి , మల్లికార్జున్ తదితరులు హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన వారిలో ఉన్నారు.

# పరకాలలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

పరకాల : వార్త మిర్రర్ : తెలంగాణ తెగువను ప్రపంచానికీ చాటిచెప్పి, మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన వీరవనిత "చాకలి ఐలమ్మ"127 వ జయంతి సందర్భంగా. పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం సోమవారం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో . టిఆర్ఎస్ పరకాల పట్టణ అధ్యక్షులు డాక్టర్. మడికొండ శ్రీను ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమలలు వేసి ఘనంగా నివాళలర్పించారు. ఈ సందర్భంగా మడికొండ శీను మాట్లాడుతూ. చాకలి ఐలమ్మ తెలంగాణ తేగువను ప్రపంచానికీ చాటిచెప్పి మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన వీరవనిత, సబ్బండ వర్గాల ఆత్మ గౌరవానికి ప్రతీకఅని, తెలంగాణ సాయుధ పోరాట వీర వనితా , భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి, తెలంగాణ ప్రజల తెగువను చాటిచెప్పిన నిప్పు కణిక చాకలి ఐలమ్మ వేల ఎకరాల అధిపతిగా ఉన్న దొర దోపిడిని ధైర్యంగా ఎదిరించి పూర్తిగా నిలిచారు. దేశ్ముక్, రజాకార్ల అరాచకాలపై ఎదురు తిరిగిన వీర వనిత మన చాకలి ఐలమ్మ అని అన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ బొచ్చు వినయ్ , ఏఎంసి ఛైర్మన్ బండి సారంగపాణి, మునిసిపల్ వైస్ ఛైర్మన్ రేగురి విజయపాల్ రెడ్డి, పిఎసిఎస్ పరకాల, మథారం ఛైర్మన్లు , వైస్ చైర్మన్ గుండేబోయిన నాగన్న , నల్లేళ్ళ లింగమూర్తి, చందుపట్ల రాజేందర్ రెడ్డి, మునిసిపల్ కౌన్సిలర్లు నల్లెళ్ళ జ్యోతీ అనిల్, అడపా రాము, పసుల లావణ్య రమేష్, శనిగరపు రజినీ నవీన్, మార్క ఉమాదేవి రఘుపతి, ఏకు రాజు, పిఎసిఎస్ డైరెక్టర్ పంచగిరి శ్రీనివాస్, శ్రీ కుంకుమేశ్వర



ఆలయ కమిటీ మాజీ డైరెక్టర్ బొచ్చు వెంకటేశ్, టిఆర్ఎస్ వార్డు కమిటీ, అనుబంధ సంఘాల నాయకులు, మొలుగురి శ్రీనివాస్, ఇంగిలి విరేశ్ రావ్, మునిగంటి విష్ణు, బొచ్చు జెపి, రాజా రమేష్, ఆల్తాఫ్, ఏరుకొండ అవినాష్, బండి వెంకటేష్, బోట్ల నరేశ్, పోషనపెళ్ళి నాగరాజు, పోచారం ఆకాష్,బొచ్చు కొమురయ్య, చేరిపెల్లి రాజేందర్ , తదితరులు పాల్గొన్నారు.



## బతుకమ్మ పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించిన ప్రభుత్వం తెలంగాణ సంస్కృతికి ఆడబిడ్డల ఆత్మగౌరవానికి పెద్దపీట

**టిఆర్ఎస్ నేత ర్యాకల శ్రీనివాస్ తాజ్పూర్ సర్పంచ్ బొమ్మరపు సురేష్**

యాదాద్రి వార్త మిర్రర్ : భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలో బతుకమ్మ చీరల పంపిణీ గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా కార్యక్రమం చేశారు సర్పంచ్ బొమ్మరపు సురేష్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం దాదాపు 350 కోట్ల రూపాయల ఖర్చుతో కోటి మంది ఆడబిడ్డలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా తయారు చేయించిన కోటి చీరలను బతుకమ్మ కానుక అందిస్తూ తెలంగాణ ఆడపడుచులను గౌరవించుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో. గ్రామపంచాయతీ ఉపసర్పంచ్. సంతోషి పాలకవర్గ సభ్యులు గ్రామ కార్యదర్శి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## జిల్లా ఏర్పాటు పట్ల నిర్లక్ష్యం

మిర్యాలగూడ వార్త మిర్రర్ : మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో సోమవారం ఆర్డిఓ కార్యాలయం ముందు ప్లే కార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు జిల్లా సాధన సమితి నాయకులు మాట్లాడుతూ మిర్యాలగూడ జిల్లాగా చేయాలని కోరుతూ 70 రోజులుగా వివిధ రూపాల్లో ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. రానున్న రోజుల్లో ఆందోళన కార్యక్రమాన్ని మరింత ఉధృతం చేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం మిర్యాలగూడ హుజూర్నగర్ నాగార్జునసాగర్ నియోజకవర్గ లతో కలిపి మిర్యాలగూడ జిల్లా చేయాలని కోరుతూ ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో జిల్లా సాధన సమితి నాయకులు బంటు వెంకటేశ్వర్లు చేగొండి మురళి యాదవ్ సయ్యద్ ఫరూక్ జ్వాలా వెంకటేశ్వర్లు ఎస్పీ నాయుడు, కొత్తపల్లి సైదులు మాదిగ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన ధీరవనిత చాకలి ఐలమ్మ: ఎమ్మెల్యే చల్లా

పరకాల వార్త మిర్రర్ : చాకలి ఐలమ్మ బహుజన ఆత్మగౌరవానికి ప్రతీక, మహిళా చైతన్య స్ఫూర్తి అని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. తెలంగాణ తెగువను పోరాట పటిమను విశ్వానికి చాటి చెప్పిన వీర వనిత, ఎందరికో ఆదర్శంగా నిలిచిన చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా మంత్రుల నివాస సముదాయంలోని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ లో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి మంత్రి వేముల ప్రశాంతి రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు చిట్టెం రామ్మోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ రాజేశ్వర్ రావు, తదితరులు ఉన్నారు.



## యువత చెడు మార్గం వైపు పయనించోద్దు

**మొగుళ్ళపల్లి ఎస్సై జాడీ శ్రీధర్**

మొగుళ్ళపల్లి : వార్తా మిర్రర్ : యువత చెడు మార్గం వైపు ప్రయాణించకుండా.. సన్మార్గంలో నడుచుకుని..వారి బావి భారత జీవితానికి బంగారు బాటలు వేసుకోవాలని మొగుళ్ళపల్లి ఎస్సై జాడీ శ్రీధర్ అన్నారు. మావోయిస్టు వారోత్సవాల్లో భాగంగా యువతకు అవగాహన కల్పించేందుకు సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై జాడీ శ్రీధర్ మాట్లాడుతూ ఈనెల 21 నుంచి 27 వరకు మావోయిస్టు పార్టీ ఆవిర్భావ వారోత్సవాలు నిర్వహిస్తున్న సందర్భంలో యువతా సంఘవిద్రోహ చర్యలకు ఆకర్షితులై అసంఘటిత చర్యలకు పాల్పడకుండా ఉంచేందుకోసం..యువతను జాగృతం చేసి..వారిని సన్మార్గం వైపు పయనించేలా కృషి చేయడం కోసం జిల్లా ఎస్పీ ఆదేశానుసారం పోలీస్ దోస్త్ అనే కార్యక్రమం ద్వారా యువతకు క్రీడలు నిర్వహించామని..క్రీడలలో గెలుపొందిన యువకులకు ప్రోత్సాహక బహుమతులను అందజేసినట్లు ఎస్సై శ్రీధర్ తెలిపారు.

# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ

చిట్యాల వార్తా మిర్రర్ : నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో నిజాం రజాకారు మూకలను ఎదిరించి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పిన వీరవనిత( చాకలి) చిట్యాల ఐలమ్మ అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ అన్నారు. చిట్యాల మండలం కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో జరిపిన కా.ఐలమ్మ జయంతి కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ప్రారంభం లో చాకలి ఐలమ్మ పాత్ర కీలకమైనదని అన్నారు. ఆమె ధైర్య సాహసాలు మహిళలు స్ఫూర్తి గా తీసుకోవాలని చెప్పారు. ముందుగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళిలు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య,మండల కమిటీ సభ్యులు నారబోయ్న శ్రీనివాసులు,రుద్రారపు పెద్దులు,శీలా రాజయ్య,అక్కనపల్లి నాగయ్య ,ఐతరాజు యాదయ్య,బాతరాజు జంగయ్య,రమేష్,దినేష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# సద్దుల బతుకమ్మ పండుగను అధికారికంగా నిర్వహిస్తున్న ప్రభుత్వం

### చీరల పంపిణీ కార్యక్రమంలో ఇస్సిపేట సర్పంచ్ కొడారి సునీత రమేష్ యాదవ్

మొగుళ్ళపల్లి : వార్త మిర్రర్ : ప్రభుత్వమే ప్రజల పండుగలను వేడుకల్లా నిర్వహించే అత్యున్నత సంప్రదాయాన్ని సీఎం కేసీఆర్ తెలంగాణ వచ్చాక ప్రారంభించారని, దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో బతుకమ్మ పండుగ ఉత్సవాలు..వేడుకల్లా ఘనంగా జరుగుతున్నాయని, ఇదే ఒరవడిని కొనసాగిస్తూ.. ఈ సారి వేడుకలను అత్యంత ఘనంగా పండుగను జరుపుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని ఇస్సిపేట గ్రామ సర్పంచ్ కొడారి సునీత రమేష్ యాదవ్ ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం రోజున ఇస్సిపేట గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టగా..ముఖ్య అతిథిగా హాజరైన ఆమె చీరలను పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. ఆదివారం నుండి ప్రారంభం కానున్న సద్దుల బతుకమ్మ.. దసరా వేడుకలను ప్రజలు అత్యంత వైభవంగా నిర్వహించుకోవాలని కోరారు. ప్రపంచంలో, దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రజల పండుగలను ప్రభుత్వమే నిర్వహిస్తున్నదని తెలిపారు. బతుకమ్మ పండుగను రాష్ట్ర పండుగగా ప్రకటించారన్నారు. ప్రతి ఏటా కోటి మందికి పైగా మహిళలకు ప్రభుత్వం కానుకగా చీరలను ఉచితంగా పంపిణీ చేస్తున్నదన్నారు. ఈ ఏడాది 24 విభిన్న డిజైన్లు, 10 రకాల ఆకర్షణీయమైన రంగులతో



మొత్తం 240 రకాల అంచులతో చీరలు తయారు చేశారన్నారు. 339.73 కోట్ల రూపాయలను ఇందుకు ప్రభుత్వం ఖర్చు చేస్తున్నదన్నారు. దీంతో నేతన్నలకు చేతి నిండా పని దొరుకుతున్నదని చెప్పారు. ఈ నేపథ్యంలో బతుకమ్మ పండుగను అత్యంత వైభంగా నిర్వహించుకోవాలన్నారు.

# కనకదుర్గ దేవాలయంలో ప్రారంభమైన నవరాత్రి ఉత్సవాలు

చిట్యాల వార్తా మిర్రర్: నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణంలోని కనకదుర్గ అమ్మవారి దేవస్థానం లో దసరా శరన్నవరాత్రి ఉత్సవములు ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు అమ్మవారిని స్వర్ణకవచ దుర్గాదేవిగా అలంకరించారు. నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరై ఉత్సవాలను ప్రారంభించారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ ఆచార్యత్వంలో గణపతి పూజ, కలశ స్థాపన కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య , కౌన్సిలర్స్ , అంబటి నాగిరెడ్డి, షీలా సత్యనారాయణ, గంజి వెంకటేశం ,బుద్ధ విమల కృష్ణమూర్తి, సాయి రెడ్డి, ప్రతాపరెడ్డి, జిట్టా శేఖర్, వరకాంతం నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు





## ఆర్థిక సాయం అందించిన నాలాపురం శ్రీనివాస్ రెడ్డి ఆమనగల్ మార్కెట్ యార్డ్ చైర్మన్

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 26 : తలకొండపల్లి మండలం రంగారెడ్డి జిల్లా చుక్కపూర్ గ్రామ గ్రామపంచాయతీ లోని గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ వారం రోజుల క్రితం దాసరి చంద్రయ్య మృతి చెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి కుటుంబానికి 5000 వెల రూపాయలు ఆర్థిక సాయం చేసిన ఆమనగల్ మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు లక్నమోని మల్లేష్ , చుక్కాపూర్ రైతు కమిటీ అధ్యక్షుడు గుమకొండ మల్ రెడ్డి ,వార్డ్ నెంబర్లు భీష్మ చారి, బుజ్జయ్య, కాలూరి మల్లేష్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణలో 57 సంవత్సరాలు నిండిన ప్రతి లబ్ధిదారునికి ఆసరా పెన్షన్ వర్తిస్తది : టిఆర్ఎస్ నేత ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ : భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామపంచాయతీ లో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఆసరా పింఛన్ గుర్తింపు కార్డులని పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ బొమ్మరపు సురేష్. గ్రామ ప్రజల సమక్షంలో సురేష్ మాట్లాడుతూ ఆసరా పెన్షన్ కార్డులు అందుకున్న ప్రజలు ఆనందంతో కేసీఆర్ మా దేవుడని అంటున్నారని కెసిఆర్ ప్రభుత్వం ప్రజల పక్షాన నిలబడుతుందని అన్నారు కార్యక్రమంలో ఉపసర్పంచి ఆర్ సంతోషి గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు బతుకమ్మ చీరల లబ్ధిదారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# రోడ్డున పడ్డ చిరు వ్యాపారస్తులకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే

### త్వరలోనే షాపింగ్ కాంప్లెక్స్ కట్టిస్తామన్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

### టిఆర్ఎస్ పార్టీతోనే ఆమనగల్ అభివృద్ధి ఎమ్మెల్యే

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 26 : రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో రోడ్డును పడ్డ చిరు వ్యాపారస్తులందరూ ఆమనగల్అభివృద్ధి కి టిఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉంది ఆమనగల్ మున్సిపాలిటీ చిరువ్యాపారస్థులు ఆమనగల్ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ తోట గిరియాదవ్ తో కలిసి కల్వకుర్తి శాసన సభ్యులు గుర్కా జైపాల్ యాదవ్ ని కలవడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ చిరు వ్యాపారస్థులు రోడ్డు వెడ్లపులో భాగంగ రోడ్డున ఉన్నా దుకానాలు కోల్పోయి రోడ్డున పడ్డ మీ గురించి, పడుతున్న బాధలను దృష్టి పెట్టుకొని ఎప్పటికప్పుడు పై అధికారుల దృష్టికి తీసుకెల్లడ%శీ% జరిగింది. ఆమనగల్ చిరు వ్యాపారస్థుల సమస్య ఒక్కొక సమస్యను పరిస్కరిస్తూ వస్తున్న%శీ% త్వరలోనే షాపింగ్ కంప్లేస్ నిర్మాణ పనులు చేపడుతం అన్ని హామీ ఇవ్వడం జరిగింది ఏకార్యక్రమంలో



చిరువ్యాపారస్థుల సంఘం అధ్య క్షులు గాజుల శ్రీను, టిఆర్ఎస్ పార్టీ నాయకులు గుత్తి బాలాస్వామి,రజాక్ చిరువ్యాపారస్థులు తదితరులు ఉన్నారు

# దేవరకొండ మత్స్యశాఖి ఎన్నికలు

### విజయం సాధించిన అభినందించిన సర్పంచ్ శివయ్య నాయక్

దేవరకొండ సెప్టెంబర్ 26 వార్త మిర్రర్ : దేవరకొండ నియోజకవర్గం పరిధిలో కట్ట కొమ్ము తండా గ్రామపంచాయతీ సర్పంచ్ శివయ్య ఆధ్వర్యంలో కొండ భీమ్మనపల్లి (చెరువు)మినీ ట్యాంక్ బండ్ కట్టకొమ్ము తండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న చెరువు మత్స్యశాఖ సొసైటీ వారు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల్లో కొప్పు ముత్తమ్మశంకరయ్య విజయం సాధించారు.. ఎన్నికల అనంతరం కొప్పు మొత్తం శంకరయ్యను అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగింది. మిగతా వారిని మత్స్యశాఖ డైరెక్టర్లుగా ఎన్నుకున్నారు. డైరెక్టర్లు జింకల పర్వతాలు,నేనావత రమేష్,నేనావత్ పాండు, ముడావత్ అతిరాం,నేనావత్ దస్రు,నేనావత్ ధారాసింగ్, నేనావత్ చిట్టి., మత్స్యశాఖ ఎన్నికల్లో విజయం సాధించిన వారిని ముఖ్య అతిథిగా విచ్చేసిన కట్ట కొమ్ము తండా సర్పంచ్ శివయ్య వారిని పూలమాలతో, శాలువాతో సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు..



## కుత్బుల్లాపూర్‌కు రేపు సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు రాక

వార్త మిర్రర్ సెప్టెంబర్ 26 కుత్బుల్లాపూర్ సర్కిల్‌బీ రేపు అనగా మంగళవారం తేదీ 27 నాడు భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు వస్తున్నారు. ఉదయం 11 గంటలకు షాపూర్ నగర్ పొట్లూరి నాగేశ్వరరావు ఏఐటీయూసీ భవన్ లో నూతనంగా ఎన్నికై వస్తున్న సందర్భంగా వారికి సన్మాన సభ ఈ సభలో పలు కీలక అంశాలను చర్చించి నిర్ణయాలు వెల్లడిస్తారు. ఉమా మహేష్. సీపీఐ మండల కార్యదర్శికుత్బుల్లాపూర్

## మావోయిస్టులకు మరియు అసాంఘీక శక్తులకు ప్రజలు సహకరించొద్దు : ఎస్సై జాడి శ్రీధర్



మొగుళ్లపల్లి : వార్త మిర్రర్ : ఈ నెల 21 నుండి 27 వరకు మావోయిస్ట్ పార్టీ ఆవిర్భావ వారోత్సవాల సందర్భంగా మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ప్రభుత్వ నిషేధిత అసాంఘిక శక్తులైన మావోయిస్టులకు మొగుళ్ళపల్లి మండల గ్రామాలలోని ప్రజలెవరూ సహకరించొద్దని, అపరిచిత వ్యక్తులు గ్రామాలలో సంచరిస్తే పోలీసు శాఖకు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని మొగుళ్ళపల్లి ఎస్సై జాడీ శ్రీధర్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలోని యువత పెడదారి పట్టకుండా ఉన్నత చదువులు చదివి గ్రామాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అలాగే మావోయిస్టు పార్టీకి గతంలో ఆకర్షితులై సానుభూతిపరులుగా ఉన్న వ్యక్తులు ఎవరైనా మావోయిస్టు పార్టీకి సహకరిస్తే కఠినమైన చర్యలను తీసుకుంటామని, అలాంటి వ్యక్తులకు చట్ట పరిధిలో శిక్ష తప్పదని ఎస్సై శ్రీధర్ హెచ్చరించారు.



## ఎస్టీ కమిటీ భవనాన్ని నిర్మిస్తున్న ఐక్యత ఫౌండేషన్

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 26 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం లో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇచ్చినటువంటి హామీ మేరకు వెల్దండ మండలం పోచమ్మ గడ్డ గ్రామపంచాయతీ పరిధిలోని దుబ్బ తండ లో ఎస్టి కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ వరలక్ష్మి ఉప సర్పంచ్ వెంకట్ రామ్ జై రామ్ లక్ష్మణ్ విమల్ మున్నా సేవ్య గోపాల్ ఐక్యత ఫౌండేషన్ సభ్యులు కొండల్ యాదవ్ రమేష్ భాస్కర్ రాహుల్ తదితరులు పాల్గొన్నారు

## రేపటి తెలంగాణ పౌరుల భవిష్యత్తు బాగు కోసం నేడు రాష్ట్రంలో బిజెపి రావాలి

### మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్




యాదాద్రి వార్త మిర్రర్ : యాదాద్రి పట్టణ కేంద్రంలో వార్త మిర్రర్ పత్రిక ప్రతినిధి గణేష్ సాగర్ తో మాట్లాడుతూ తెలంగాణలో యువతకు ఉపాధి లేదు ఉద్యోగాలు లేని బంగారు తెలంగాణ పేరుతో ప్రజలను మభ్యపెట్టి కుటుంబ పాలన సాగిస్తూ ప్రాజెక్టులు అని సంక్షేమ పథకాలు అని వేలకోట్లు వెనకేసుకొని యువతని రైతాంగాన్ని తెలంగాణ భవిష్యత్తును గాలికి వదిలేసిన తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు రానున్న ఎలక్షన్ లో బిజెపికి అధికారం కట్టబెడితే తప్ప ఈ రాష్ట్రాన్ని ఎవరు కాపాడలేరని అన్నారు తెలంగాణలో అన్ని ప్రాంతాలు అన్ని వర్గాలు అభివృద్ధి చెందాలంటే భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తేనే సాధ్యమవుతుందని అన్నారు



## జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన తెరాస రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 26 : రంగారెడ్డి జిల్లా అమనగల్లు మండలం పుల్గొని పల్లి తాండ జి ఎస్ ఆర్ యువ సేన ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన తెరాస రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, ఎంపీటీసీ సరిత పంతునాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూరమల్ల సుభాష్, తలకొండ పల్లి తెరాస పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, సుమన్ నాయక్, సతీష్, నిర్వాహకులు రైసల్ నాయక్, కళ్యాణ్ నాయక్, నరేందర్, వినోద్ నాయక్, శ్రీ ఆదివాసీ, లండం శివ, శ్రీ ఆదివాసీ, రాజా, బన్నే శేఖర్ పాల్గొన్నారు.



## రాష్ట్రాభివృద్ధికి, ప్రజాసంక్షేమానికి పాటుపడుతున్న ప్రభుత్వం తెరాస ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మిర్యాలగూడ వార్త మిర్రర్ : త్వరలో జరుగు మునుగోడు ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మిర్యాలగూడ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు చౌటుప్పల్ పట్టణంలోని లింగోజిగూడ హరిజనవాడ లోని ప్రతి ఇంటికి వెళ్లి తెరాస ప్రభుత్వం చేస్తున్న రాష్ట్ర అభివృద్ధిని, పేద ప్రజలకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ మునుగోడు కు జరుగు జరుగు ఉప ఎన్నికలలో తెలంగాణ రాష్ట్ర సమితి కి ఓట్లు వేసి ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని ప్రజలకు వివరిస్తున్నారు. వీరి వెంట స్థానిక టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎంపీపీ ఆధ్వర్యంలో ఐలమ్మ జయంతి వేడుకలు

హుజూర్‌నగర్ సెప్టెంబర్ 26 వార్త మిర్రర్ ప్రతినిధి : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ ఆశయాలు సాధించాలని ఎంపీపీ శ్రీనివాసు , హుజూర్ నగర్ ఆర్డిఓ వెంక రెడ్డి, జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి కోరారు. సోమవారం హుజూర్ నగర్ పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అధ్యక్షతన ఐలమ్మ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదరికంలో పుట్టి నా ఐలమ్మ సాయుధ పోరాటానికి స్ఫూర్తినిచ్చారని అన్నారు. భూస్వాముల ఆగడాలపై పోరాటాలు చేసిన గొప్ప నాయకురాలు అన్నారు. రజాకార్లను గడగడలాడించిన జీరవనిత అన్నారు. నైజాం నవాబుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించారని అన్నారు. ఆమె పోరాటం ఎంతోమందికి స్ఫూర్తి కలిగించిందన్నారు. ఐలమ్మ జయంతి వర్ధంతి వేడుకలను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ఎంతో గొప్ప విషయం అని కెసిఆర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సీఎం కేసీఆర్ సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ కు ఐలమ్మ పేరు నామకరణం చేయాలని కోరారు. ఐలమ్మ విగ్రహాన్ని హైదరాబాదులోని ట్యాంకుబండు పై ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో త్రివేణి ,ఇందిరాల వెంకటేశ్వర్లు, నాగార పాండు, దాసరాజు నారాయణరావు, పెద్దారపు



భవాని శంకర్ దుగ్గి గురు వర్మ చిక్కుళ్ళ గోవిందు, ఎం వెంకటేశ్వర్లు, అరుణ్ కుమార్, గువ్వల వీరయ్య , గూడెపు దీప, వీరభద్రరావు ,కొమ్ము శ్రీనివాస్, జక్కుల రమేష్, బిక్షం , యాకోబు, పాల్గొన్నారు.

# డీ ఎస్ ఓ మోహన్ బాబును అరెస్ట్ చేయాలి

### మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్



నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా రేషన్ దందా చేస్తున్న వ్యాపారస్తులు క్రిమినల్స్ ల వ్యవహరిస్తూ సామాన్య ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేయడంతో పాటు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ బియ్యంతో నిరుపేద కుటుంబాలకు చెందిన ప్రజలకు కడుపునిండా అన్నం పెట్టే ప్రయత్నం చేస్తుంటే రైస్ మిల్లర్లు ప్రభుత్వ పథకాలను పక్కదారి పట్టిస్తూ తెలంగాణ ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ ఆవేదన వ్యక్తం చేశారు. కల్వకుర్తిలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాగర్ కర్నూల్ డిఎస్ఓ మోహన్ బాబు ఆధ్వర్యంలోని జిల్లా వ్యాప్తంగా అక్రమ రేషన్ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా ఏడాదంతా కొనసాగుతుందని పేర్కొన్నారు. డిఎస్ఓ మోహన్ బాబుకు జిల్లావ్యాప్తంగా ఉన్న రైస్ మిల్లర్లు ప్రతి నెల,లేదంటే 6 నెలలకు ఒకసారి లక్షలాది రూపాయలు అప్పనంగా బుట్ట చెబుతున్నారని తెలిపారు. భారీ డబ్బులు రైస్ మిల్లర్ల నుంచి దోచుకుంటున్న డిఎస్ఓ మోహన్ బాబు జిల్లా వ్యాప్తంగా అవినీతి అక్రమాలకు పాల్పడుతూ రేషన్ దందా కొనసాగిస్తున్న రేషన్ మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయకుండా వారిని రక్షిస్తున్నారని చిత్తరంజన్ దాస్ పేర్కొన్నారు.ఆయనపై క్రిమినల్ కేసు నమోదు చేసి వెంటనే ఆయనను అరెస్టు చేసి అయిన ఆస్తులన్నింటినీ జప్తు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా డిఎస్ఓ వ్యవహార శైలిపై రాష్ట్ర అధికారులు వెంటనే స్పందించి ఆయనపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కల్వకుర్తి కేంద్రంగా అక్రమ రేషన్ దందా జోరుగా కొనసాగుతుందని దీనికి తోడు రేషన్ మిల్లులు నిర్వహిస్తున్న వ్యాపారస్తులు, రౌడీలాగా వ్యవహరిస్తూ అక్రమ దందా నిర్వహిస్తున్నారని ఎవరైనా ప్రశ్నిస్తే దాడులను సైతం చేసేందుకు వెను కాడడం లేదని తెలిపారు. నాలుగు రోజుల క్రితం కల్వకుర్తిలోని శ్రీనిధి రైస్ మిల్లులో 1221 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుబడటం జరిగిందని, దీనికి సంబంధించి స్థానిక లారీ అసోసియేషన్ నాయకులు ప్రశ్నించేందుకు వెళ్లగా వారిని మిల్లులో వేసి తాళం వేయడం జరిగిందని చిత్తరంజన్ దాస్ పేర్కొన్నారు. కల్వకుర్తిలోని కొంతమంది రైసుమిల్లర్లు రౌడీ షీటర్లుగా వ్యవహరిస్తూ ఈ ప్రాంత ప్రజలను తీవ్ర భయాందోళనకు గురి చేసేలా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. అప్పుచేసి రైస్ మిల్లులు ఏర్పాటు చేసిన కొంతమంది వ్యక్తులు, నేడు కోటీశ్వరులుగా మారడంలో ఆంతర్యం ఏంటని ఆయన ప్రశ్నించారు. కెసిఆర్ నాయకత్వంలోని టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరూ కడుపునిండా తిండి తినాలని ఉద్దేశంతో రేషన్ బియ్యం ఒక్క రూపాయికి పంపిణీ చేస్తుండగా, ఈ అవినీతి అక్రమార్కులు రైస్ మిల్లర్లను ఏర్పాటు చేసుకొని కోట్లాది రూపాయల సంపాదనగా విచ్చలవిడిగా రేషన్ దందా కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి వారిపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని మిల్లులను సీజ్ చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. స్థానికంగా ఉండే కొంతమంది రాజకీయ నాయకుల అండ దండలతోనే రైస్ మిల్లర్లు విచ్చలవిడిగా అవినీతి , అక్రమాలకు పాల్పడుతున్నారని ప్రశ్నించే వారిపై దాడులు చేసేందుకు సైతం వెనుకాడ లేదని తెలిపారు. కల్వకుర్తిలోని శ్రీనిధి రైస్ మిల్లులో లారీ అసోసియేషన్ సభ్యులను మిల్లులో వేసి తాళం వేసిన మిల్లు నిర్వాహకులపై అటెంప్ట్ టు మర్డర్ కేసు నమోదు చేసి వారిని జైలుకు పంపాల్సిన అవసరం ఉందని చిత్తరంజన్ దాస్ పేర్కొన్నారు. స్థానికంగా ఉండే రాజకీయ నాయకుల అండతోనే రైస్ మిల్లర్లు రెచ్చిపోతున్నారని తెలిపారు. ప్రజల నోటికాడి కూడును లాక్కుంటున్న రైస్ మిల్లర్లను వెంటనే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. డీఎస్ఓ మోహన్ బాబు పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, ఆయన ఆస్తులను వెంటనే జప్తు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. లేదంటే జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు తీవ్రత తీవ్రతరం చేయనున్నట్లు చితరంజన్ దాస్ తెలిపారు. కల్వకుర్తి డెవలప్మెంట్ కమిటీ అధ్యకులు వెంకటేష్ గౌడ్, ముఖ్య నేతలు పెద్దయ్య యాదవ్, శేఖర్, సదానందం గౌడ్, శశికుమార్ గౌడ్, రెడ్డి పాకుల గోపాల్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాని పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన గోలి శ్రీనివాస్‌రెడ్డి



వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 26 : రంగారెడ్డి జిల్లా మాడ్గుల్ మండలం కొలుకులపల్లి గ్రామనికి చెందిన మహమ్మద్ హాజీ పాష తండ్రి మహమ్మద్ బురాన్ అనారోగ్యంతో మృతి చెందాడు విషయం తెలుసుకున్న టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి సోమవారం రోజు బాధిత కుటుంబాన్ని పరామర్శించి 4000/? వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ డైరెక్టర్ సురమల్ల సుభాష్, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బట్టు భూపతిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చిలక రాజు, జంగయ్య, మట్టపాండు, టిఆర్ఎస్ యువ నాయకులు రాజ వర్ధన్ రెడ్డి, మున్నా నాయక్, శివ, శ్రీకాంత్, రెడ్డిమోని మహేష్, పవన్ కుమార్, పడాల అబి, పడాల శివ, నాగిళ్ల మధు, పడాల కుమార్, పోలే శేఖర్, కొమ్ము రవికుమార్ హాజీ భాష, తొట్ల మహేష్ తదితరులు ఉన్నారు

## జిల్లా సాధన కోసం 48 గంటల నిరాహార దీక్ష కు భారీ మద్దతు




మిర్యాలగూడ వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత కొత్త జిల్లాల ఏర్పాటులో మిర్యాలగూడ కేంద్రంగా జిల్లాగా ప్రకటించకపోవడంతో ఇక్కడ కొన్ని నెలలుగా పలు సంఘాల ఆధ్వర్యంలో జిల్లా ఏర్పాటు కోసం ఉద్యమాలు జరుగుతూ వస్తున్నాయి. మిర్యాలగూడ జిల్లా సాధన కోసం సామాజికవేత్త రిషికేశ్ రాజు పట్టణములోని స్థానిక అమరవీరుల స్తూపం వద్ద 48 గంటల నిరాహార దీక్ష చేపట్టి సోమవారానికి రెండవ రోజు చేరడంతో పలు సంఘాల నాయకులు నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపారు. మద్దతు తెలిపిన వారిలో టిఆర్ఎస్ నాయకులు నాగార్జున చారి, కాంగ్రెస్ నాయకులు బత్తుల లక్ష్మారెడ్డి, నూకల వేణుగోపాల్ రెడ్డి, గంగపుత్ర సంఘం అధ్యక్షులు కంధర బోయిన వీర్రాజు, సైదులు గంగపుత్ర, కౌన్సిలర్లు రామకృష్ణ, చిలుకూరు బాలు యోగ సంఘ అధ్యక్షులు కోల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీలు ఫెలై అనారోగ్యంతో బాధపడుతున్న శ్రీనివాస్‌కు రూ.40,000 ఆర్థిక సహాయం

### హంజా కిషన్ నాయక్ ట్రస్ట్



పీఏ పల్లి సెప్టెంబర్ 26వార్త మిర్రర్ : పీఏపల్లి మండల కేంద్రానికి చెందిన నారా యణదాసు శ్రీనివాస్ గత కొంతకాలంగా రెండు కిడ్నిలు చెడిపోయి అనారోగ్యంతో బాధపడుతు ఏమి పని చేయలేక ఇబ్బంది పడుతున్నడు. ఈ విషయం స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లగొండ జిల్లా జడ్పీఫ్లోర్ లీడర్ అలుగుబెల్లి శోభారాణి ఏవిరెడ్డి ద్వారా తెలుసుకున్న అఖిల భారత ఆదివాసి కాంగ్రెస్ కో–ఆర్డినేటర్ మరియు పిసిసి మెంబర్ నేనావత్ కిషన్ నాయక్ స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి తన పరిస్థితి బాగులేదని,కనీసం ఇల్లు కూడా లేదని,ఐదుగురు ఆడపిల్లలు ఉన్నారని, బతకడం కూడా కష్టమని ఆర్థిక సాయం చేయమని అడుగగా వెంటనే స్పందించి కిషన్ నాయక్ ఇంటి పై రేకులు వేయిస్తానని మాటిస్తు, తక్షణ హార్థిక సాయంగా హంజా కిషన్ నాయక్ ట్రస్ట్ ద్వారా 40,000రూ. చెక్కును నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆమటి శివ, వజ్జశ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీనివాస్ కు అందజేయడం జరిగింది, అనంతరం కిషన్ నాయక్ గారు మాట్లాడుతూ మీరు ఏమీ అధైర్యపడవద్దు నీకు మీ పిల్లల చదువులకై ఏర్పాట్లు చేస్తానని హామీ ఇచ్చారు.స్థానికులు నారాయణదాసు యాదగిరి,నగేష్, నీరంజన్వారితో ఉన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీధర్ నాయక్, రామునాయక్, రంగ నాయక్, జైపాల్ నాయక్,అంకూరి మల్లేష్, కొర్రనరేందర్, ఎన్ఎస్యుఐనాయకులు నేనావత్ రాజా నాయక్,మోహన్ నాయక్, చిత్రం రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 26 : రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణా రైతాంగ పోరటానికి నాంది పలికిన వీరవనిత, సామా జిక ఆధునిక పరిణా మానికి నాంది పలికిన స్త్రీ దైర్యశాలి. భూమి కొసం, భుక్తి కోసం, విముక్తి కోసం సాగి న పోరులో మమేకమైంది. ఆమె కొడవలి చేత బడితే పిడితజనం కడలిలా తరలివచ్చారు. భూమి లేకపోతే జిందగీ లేదని రక్తతర్పణ ము చేసినా బందగి దారిలో నడిచింది. సంగం లో చేరితే సంగతి చెప్తనన్న దొరకు ఏ గతి లేకుండా చేసింది. వెట్టిచాకరి చేసే వారు అలాగా జనం కాదు,సహస్రవృత్తులు చేసే సకలజనం అనీ చాటి చెప్పింది. అలాంటి దీరవనిత జయంతి వేడుకలు అమనగల్లు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి అనిత విజయ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. జెడ్పీటీసీ అనురాధ పత్యా నాయక్ . పోలేపల్లి సర్పంచ్ బలరాం, ఎంపీడీవో పర్యవేక్షణ అధికారి రమేశ్, సీనియర్ అసిస్టెంట్ కుమార్, భాస్కర్, విక్రమ్, భీమయ్య, రాజు పాల్గొన్నారు.



## సొంత డబ్బులతో సిసి రోడ్ వేపిచ్చిన గంప వెంకటేష్ గుప్తా పిఏసిఎస్ చైర్మన్

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 26: రంగారెడ్డి జిల్లా కడ్తల్ గ్రామంలో 11 వార్డులో సిరిగిరి నరసింహ ఇంటి వద్ద గల్లీలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ ఆమనగల్ కడ్తల్ మండలాల పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ అన్న గారు తమ సొంత డబ్బులతో సీసీ వేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మంకీ మమత శ్రీను పెరమల్ల మల్లయ్య రాయకండి బిక్షపతి కంబాలపల్లి శ్రీకాంత్ రాయి కంటి సురేష్ ఊరడి రమేష్ తదితరులు పాల్గొన్నారు



## మైనంపల్లి గ్రామంలో బతుకమ్మ చీరల పంపిణీ

దేవరకొండ సెప్టెంబర్ 26 వార్త మిర్రర్ : దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామంలో సోమవారం నాడు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న బతుకమ్మ చీరలను పంపిణీ చేసిన మైనంపల్లి ఎంపీటీసీ కొర్ర గౌతమి-రాంసింగ్ నాయక్, గ్రామసర్పంచ్ వడిత్య దీప్లా నాయక్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఉప సర్పంచ్ వెంకట్, మైనంపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి హరిత రెడ్డి, వార్డు సభ్యులు లచ్చిరామ్ నాయక్, గణేష్ నాయక్,బాలాజీ నాయక్, సొమ్లు నాయక్,బగ్గనాయక్,గ్రామస్థులు పాల్గొన్నారు.



## ఘనంగా సాకలి ఐలమ్మ నివాళి

పీ.ఏ.పల్లి సెప్టెంబర్ 26 వార్త మిర్రర్ : తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత, సంపండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక, బహుజన బిడ్డ, భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన మన తెలంగాణ వీరవనిత "సాకలి ఐలమ్మ" జయంతి సందర్భంగా పీ.ఏ.పల్లి మండలం ఎంపీడీవో కార్యాలయంలో చిత్రపటానికి పూలమాల వేసినా మండల ఎంపీపీ వంగాల ప్రతాప్ రెడ్డి. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారు ఘన నివాళి అర్పించారు. మండల ఎంపీడీవో,మండల పిఏసిఎస్ చైర్మన్ % టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుల యెల్గూరి వల్లపురెడ్డి, వైస్ ఎంపీపీ అరవపల్లి సరిత నరసింహ, స్థానిక సర్పంచ్ గొర్ల సైదమ్మ శ్రీనివాస్, దేవరకొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు యర్ర యాదగిరి, అమరేందర్,కార్యాలయ సిబ్బంది ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు..



## దళితుల హృదయాలను గెలిచి దళిత బంధుతో దళితుల కుటుంబాల్లో వెలుగులు నింపిన కేసీఆర్

### తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్

యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా సర్వేల్ గ్రామంలో దళితుల ఆత్మీయ సమ్మేళన సభలో గాదరి కిషోర్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో కెసిఆర్ దళితుల హృదయాల మన్నెలను పొందిన కేసీఆర్ అని అన్నారు దళిత బంధుత్వం దళిత హృదయాల్లో వెలుగులు నింపింది కేసీఆర్ అని అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మునుముందు కూడా దళిత సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు చేపడుతుందని ఎమ్మెల్యే గాదర్ కిషోర్ కుమార్ అన్నారు. నారాయణపూర్ ఎంపీపీ ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి జడ్పిటిసి భానుమతి మండల సర్పంచులు టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## దేవరకొండ ఎంపీడీవోతో సమాచార హక్కు చట్టం ప్రచార సమితి సమావేశం

దేవరకొండ సెప్టెంబర్ 26 వార్త మిర్రర్ : మండల ప్రజాపరిషత్ కార్యాలయం దేవరకొండ మండలంలో సర్పంచ్, గ్రామపంచాయతీ నిధుల ముద్దిగొండ, ఇద్దంపల్లి, కమలాపూర్ గ్రామపంచాయతీలకు ఆర్టీఐ అప్పిలేట్ హెరింగ్ జరిగాయి.ఈ కార్యక్రమం సమాచార హక్కు చట్టం ప్రచార సమితి 2005(ఆర్టీఐ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొర్ర కిషన్ నాయక్,రాష్ట్ర నాయకులు కాట్రవత్ రాజు నాయక్, పాల్గొన్నారు. ఈ సందర్భంగాఎంపీడీఓ మాట్లాడుతూ సమాచారం దరఖాస్తుదారునికి కచ్చితంగా ఇవ్వవలసిందేనని పంచాయతీ సెక్రెటరీలకు తెలియజేశారు.ఈ తెలియపరచని ఎడల తగు చర్యలు తీసుకుంటానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది,పంచాయతీ సెక్రెటరీ తుదితరులు పాల్గొన్నారు...



## చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణలో పాల్గొన్న పాల్వాయి స్రవంతి

చౌటుప్పల్ వార్త మిర్రర్: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా స్వాములవారి లింగోటం గ్రామంలో విగ్రహావిష్కరణ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునుగోడు ఉపఎన్నిక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి హాజరై విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు చాకలి ఐలమ్మ పోరాటం నేటి యువతకు ఆదర్శం అని రామచంద్రారెడ్డిని ఎదిరించిన దీరవనిత అని కొనియాడారు అలాగే గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేయించారు మార్గమధ్యంలో ప్రతిష్ట కంపెనీ వద్ద కార్మికులు ధర్నా చేస్తున్న విషయం తెలుసుకొని వారి సమస్యల సాధనకై వారు చేస్తున్న పోరాటానికి మద్దతుగా వారు కూడా ధర్నాలో పాల్గొన్నారు వారి వెంట లింగోటం గ్రామ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు

# తెలంగాణ తేగువను ప్రపంచానికీ చాటిచెప్పి మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన వీరవనిత

### మర్రిచెట్టు తండా సర్పంచ్ శ్రీను నాయక్



దేవరకొండ సెప్టెంబర్ 26 వార్త మిర్రర్ : దేవరకొండ మండలం మర్రిచెట్టు తండాలో నిర్వహించిన చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో మైనంపల్లి ఎంపీటీసీ కొర్ర గౌతమి-రాంసింగ్ నాయక్ స్థానిక సర్పంచ్ శ్రీను నాయక్ పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ శ్రీను నాయక్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ తేగువను ప్రపంచానికీ చాటిచెప్పి మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన వీరవనిత, సబ్బండ వర్గాల ఆత్మ గౌరవానికి ప్రతీకఅని, తెలంగాణ సాయుధ పోరాట వీర వనితా , భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి, తెలంగాణ ప్రజల తెగువను చాటిచెప్పిన నిప్పు కణిక చాకలి ఐలమ్మ వేల ఎకరాల అధిపతిగా ఉన్న దొర దోపిడిని ధైర్యంగా ఎదిరించి పూర్తిగా నిలిచారు. దేశ్ముక్, రజాకార్ల అరాచకాలపై ఎదురు తిరిగిన వీర వనిత మన చాకలి ఐలమ్మ అని అన్నారు . ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కీర్తి, వార్డు నెంబర్లు,గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ పట్టణంలో కుండ పోత వర్షం



దేవరకొండ సెప్టెంబర్ 26 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణంలో సోమవారం రాత్రి నుంచి భారీ వర్షం కురుస్తుండడంతో పట్టణంలోని వీధులన్నీ జలమయమయ్యాయి. 7.30 గంటలకు చినుకులతో మొదలైన భారీ వర్షంగా మారింది. డిండి రోడ్డు చౌరస్తాలో భారీగా వర్షం నీరు నిలిచింది. ద్విచక్ర రహదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలో పలు కాలనీలో సుభాష్ రోడ్డు, గాంధీ బజార్, ఖిల్లాబజార్, పలు కాలనీల్లో లోతట్టు ప్రాంతాలు నీటిలో మునిగాయి. దేవరకొండ మండలంలోని చుట్టుపక్కల గ్రామాల్లో కూడా వర్షం కురుస్తుండటంతో పంటలకు మేలు జరుగుతుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## బిజెపిలో చేరికలు

చౌటుప్పల్ వార్త మిర్రర్ : చౌటుప్పల్ మండలం చింతల గూడెం గ్రామంలో సోమవారం రోజున టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నుండి సుమారు 30 మంది కార్యకర్తలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఆధ్వర్యంలో బిజెపిలో చేరడం జరిగింది బిజెపి నాయకులు సుర్కంటి శేఖర్ రెడ్డి,గుమ్మడి నరేందర్ రెడ్డి,అరిగే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యలగూడెం సాధన సమితి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు



చౌటుప్పల్ వార్త మిర్రర్: కొయ్యలగూడెం సాధన సమితి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు సోమవారం సోమవారం రోజున ప్రారంభమైనవి సాధన సమితి కన్వీనర్ మాచర్ల సంతోష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ రేలే నిరాహార దీక్షలకు హుజూర్నగర్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకటరెడ్డి బీసీ కమిషన్ తరోజు ఆచారి సందర్శించి సంఘీభావం తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో రవ్వ సంతోష్ కుమార్ గుర్రం ప్రసాద్ రెడ్డి గుర్రం యాదిరెడ్డి వరదాల శివారెడ్డి శ్రావణ్ కుమార్ కరుణాటి శివప్రసాద్ మురళి సుమతి మోహన్ రెడ్డి సాయి గౌడ్ రాపోలు సోమశేఖర్ కుంట్ల వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## రాపర్తి నాగరాజు ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలు



వార్త మిర్రర్ సెప్టెంబర్ 26 కుత్బుల్లాపూర్ సర్కిల్ : జగద్గిరిగుట 126 డివిజన్లో చాకలి ఐలమ్మ చౌరస్తాలో చాకలి చిట్యాల ఐలమ్మ 127వ జయంతి ఉత్సవాలు భాగంగా తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర నాయకుడు రాపర్తి నాగరాజు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం రాపర్తి నాగరాజు మాట్లాడుతూ నిజాం నిరంకుశత్వానికి ఎదురునిలిచి రజాకార్ల ఆగడాలకు అడ్డునిలిచి భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పేద ప్రజల పక్షాన పోరాటం చేసి దున్నేవాడిదే భూమి అనే నినాదంతో భూమి లేని నిరుపేదలకు లక్షల ఎకరాల భూమి పంచి పేదల గుండెల్లో నిలిచిన తెలంగాణ వీరనారి శ్రీమతి చిట్యాల ఐలమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట సంఘం అధ్యక్షులు రామగుండం నాగరాజు గౌరవ అధ్యక్షులు రావుల సత్యనారాయణ మైలారం రాజు కొత్తపెల్లి సతీషు. రామకృష్ణ. గుమ్మడి రాజుల రాజు ఆలేటి సిద్ధులు .రావుల నాగరాజు. తదితరులు పాల్గొన్నారు

## దేవరకొండ: టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ పార్టీ నేతలు



దేవరకొండ సెప్టెంబర్ 26 వార్త మిర్రర్ : దేవరకొండ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు సోమవారం టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డిని హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా నియోజకవర్గ భవిష్యత్తు రాజకీయాల గురించి సుదీర్ఘంగా చర్చించారు.ఆయనను కలిసిన వారిలో మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, పీసిసి & పిఏసీస్ చైర్మన్ జాలేనరసింహ రెడ్డి, జాతీయ కాంగ్రెస్ కో-ఆర్డినేటర్ నేనావత్ కిషన్ నాయక్,రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు రామావత్ జగన్ లాల్ ఉన్నారు.

# వీరనారే తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ 127వ జయంతి వేడుకలు



హస్తినాపురం సెప్టెంబర్ 26 వార్త మిర్రర్ : హసనాపురం డివిజన్ చింతలకుంట చెక్ పోస్ట్ వద్ద గల వీరనారి తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ 127వ జయంతి సందర్భంగా ఎల్బీనగర్ తెరాస పార్టీ ఇంచార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ గారు ఎల్బీనగర్ చాకలి ఐలమ్మ ఐక్య వేదిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహనికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. బి యన్ రెడ్డి నగర్ డివిజన్ సాహెబ్ నగర్ వనస్థలిపురం మడలేశ్వర రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో,సాహెబ్ నగర్ వెంకటేశ్వర కాలనీలో ఐలమ్మ రజక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలలో పాల్గొని వీరనారి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలలో వనస్థలిపురం మడలేశ్వర రజక సంఘం అద్యక్షులు వెంకటేష్ , బాలరాజు , మహేందర్ , యాదగిరి , సందీప్ , చంద్ర శేఖర్ , అంజయ్య , శేఖర్ , పద్మా నాయి , రవీందర్ , సంతోష్ , రవి , సురేష్ , తేజేష్ , సాయి, రాజు , నరసింహ, వెంకటేశ్వర కాలనీ రజక సహకార సంఘం అద్యక్షులు బొమ్మరాజు రవి , చందు, మహేష్ , శేఖర్ , శ్రీను , విష్ణు , నరసింహ, జంగయ్య, రామాచారి, జగదీష్ , ఆంజనేయులు, ఎల్బీనగర్ చాకలి ఐలమ్మ ఐక్య వేదిక సంఘం అద్యక్షులు బాతురాజు నరసింహ , ప్రధాన కార్యదర్శి జి.చంద్రయ్య , ఉపాధ్యక్షులు బాతురాజు సాయిలు, నాంపల్లి శ్రీనివాసులు , కార్యదర్శులు భోగరాజు యాదగిరి , జూపల్లి అంజనేయులు , కోశాధికారి రుద్రపాల శ్రీరాములు, సభ్యులు మల్లేష్ , చంద్రమౌళి , నాగయ్య , లింగయ్య , సావిత్రమ్మ , సుజాత , జగన్ , గణేష్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ తేగువను ప్రపంచానికీ చాటిచెప్పి మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన వీరవనిత

### మర్రిచెట్టు తండా సర్పంచ్ శ్రీను నాయక్



దేవరకొండ సెప్టెంబర్ 26 వార్త మిర్రర్ : దేవరకొండ మండలం మర్రిచెట్టు తండాలో నిర్వహించిన చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో మైనంపల్లి ఎంపీటీసీ కొర్ర గౌతమి-రాంసింగ్ నాయక్ స్థానిక సర్పంచ్ శ్రీను నాయక్ పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ శ్రీను నాయక్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ తేగువను ప్రపంచానికీ చాటిచెప్పి మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన వీరవనిత, సబ్బండ వర్గాల ఆత్మ గౌరవానికి ప్రతీకఅని, తెలంగాణ సాయుధ పోరాట వీర వనితా , భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి, తెలంగాణ ప్రజల తెగువను చాటిచెప్పిన నిప్పు కణిక చాకలి ఐలమ్మ వేల ఎకరాల అధిపతిగా ఉన్న దొర దోపిడిని ధైర్యంగా ఎదిరించి పూర్తిగా నిలిచారు. దేశుమ్క్, రజాకార్ల అరాచకాలపై ఎదురు తిరిగిన వీర వనిత మన చాకలి ఐలమ్మ అని అన్నారు . ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కీర్తి, వార్డు నెంబర్లు,గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



## జెడ్పిటిసి అనురాధ పత్య నాయక్ ను సన్మానించిన రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు నిట్ట నారాయణ సర్పంచ్ గోదాదేవి ఎగిరే శెట్టి సత్యం

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 26 : రంగారెడ్డి జిల్లా అమంగల్ మున్సిపాలిటీ పరిధిలో జడ్పీటీసీ అనురాధ పత్య నాయక్ కి శాలువుతో సత్కారించి మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నిట్ట నారాయణ ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, నాయకులు తదితరులు



## సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఎమ్మెల్సీని శాలువాతో సత్కరించిన జడ్పిటిసి ఉప్పల వెంకటేష్

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 26 : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ని ఘనంగా సన్మానించిన తలకొండపల్లి మండల జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మరియు మండల పరిషత్ అధ్యక్షురాలు ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ నాయకులు అధికారులు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు



## చాకలి ఐలమ్మకు నివాళులర్పించిన చైర్ పర్సన్ అనిత రామకృష్ణ

పరకాల: వార్త మిర్రర్ : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను పురపాలక సంఘం పరకాల కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె చేసిన పోరాటాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ టి. శేషు, కౌన్సిలర్స్ మడికొండ సంపత్ కుమార్ , ఒంటెరు సారయ్య, నల్లేల్ల జ్యోతి అనిల్ కుమార్, అడప రాము, శనిగరపు రజినీ నవీన్ , మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్,చందుపట్ల సుజాత సాయి తిరుపతి రెడ్డి, ఏకు రాజు,కో ఆప్షన్ సభ్యులు ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి, షబ్బీర్ అలీ,ముఫినా ఫాతిమా,బండి వెంకటేష్, పట్టణ ప్రచార కార్యదర్శి బొచ్చు జెమిని, ఏకు ఈశ్వర్, హమీద్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శాలివాహన కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ఎంగిలి పువ్వు బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు




## తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ

నాగర్ కర్నూల్ జిల్లా, తెలకపల్లి వార్త మిర్రర్ : భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను,పోరాట స్ఫూర్తి ప్రపంచానికి చాటిన నిప్పు కనిక, మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ గారి జయంతి సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎంపీపీ కొమ్ము మధు గారు, ఎంపిటిసి రమేష్ గారు, ఎంపీ ఓ వెంకట్ గారు, రైతుబంధు అధ్యక్షుడు మాధవ రెడ్డి గారు మండల నాయకులు సర్పంచులు,మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు



## వీరనారే తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ 127వ జయంతి వేడుకలు

హస్తినాపురం సెప్టెంబర్ 26 వార్త మిర్రర్ : హసనాపురం డివిజన్ చింతలకుంట చెక్ పోస్ట్ వద్ద గల వీరనారి తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ 127వ జయంతి సందర్భంగా ఎల్బీనగర్ తెరాస పార్టీ ఇంచార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ గారు ఎల్బీనగర్ చాకలి ఐలమ్మ ఐక్య వేదిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహనికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. వనస్థలిపురం మడలేశ్వర రజక సంఘం అధ్యక్షులు వెంకటేష్ , బాలరాజు , మహేందర్ , యాదగిరి , సందీప్ , చంద్ర శేఖర్ , అంజయ్య , శేఖర్ , పద్మా నాయీ , రవీందర్ , సంతోష్ , రవి , సురేష్ , తేజేష్ , సాయి, రాజు , నరసింహ వెంకటేశ్వర కాలనీ రజక సహకార సంఘం అద్యక్షులు బొమ్మరాజు రవి , చందు, మహేష్ , శేఖర్ , శ్రీను , విష్ణు , నరసింహ, జంగయ్య, రామాచారి, జగదీష్ , ఆంజనేయులు, ఎల్బీనగర్ చాకలి ఐలమ్మ ఐక్య వేదిక సంఘం అద్యక్షులు బాతురాజు నరసింహ , ప్రధాన కార్యదర్శి జి.చంద్రయ్య , ఉపాధ్యక్షులు బాతురాజు సాయిలు, నాంపల్లి శ్రీనివాసులు , కార్యదర్శులు భోగరాజు యాదగిరి , జూపల్లి అంజనేయులు , కోశాధికారి రుద్రపాల శ్రీరాములు, సభ్యులు మల్లేష్ , చంద్రమౌళి , నాగయ్య , లింగయ్య , సావిత్రమ్మ , సుజాత , జగన్ , గణేష్ పాల్గొన్నారు



**శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలకు, ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, శ్రీరామాంజనేయ యువజన సంఘం చైర్మన్ కె.యం.ప్రతాప్**

వార్త మిర్రర్ సెప్టెంబర్ 26 కుత్బుల్లాపూర్ సర్కిల్ : 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని, కుత్బుల్లాపూర్ గ్రామంలో గల, శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ఆవరణలో, శ్రీ రామాంజనేయ యువజన సంఘం వారు ఏర్పాటు చేసినటువంటి శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలకు, ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, శ్రీరామాంజనేయ యువజన సంఘం చైర్మన్ కె.యం.ప్రతాప్ ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ, గత 28 సంవత్సరాల నుండి శ్రీ రామాంజనేయ యువజన సంఘం వారు నిర్వహిస్తున్నటువంటి శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారిని నిష్టగా పూజించడం జరుగుతుందన్నారు. యువ నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కెపి విశాల్ గౌడ్ శ్రీ రామాంజనేయ యువజన సంఘం సభ్యులు బూడిద రఘురాములు,గోపగోని నరహరి, కూన అశోక్, బండి బిక్షపతి, పెద్ది మల్లేశం, రత్నం మురళి, గుడ్డి సత్తయ్య, కన్నా, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ టిఫిన్ సెంటర్ ప్రారంభించిన 131 డివిజన్ తెరాస సీనియర్ నాయకులు గౌరీష్



వార్త మిర్రర్ సెప్టెంబర్ 26 కుత్బుల్లాపూర్ సర్కిల్ : 131 డివిజన్ కుత్బుల్లాపూర్ సంజీవయ్య నగర్ చౌరస్తా లో నూతనంగా ఏర్పాటు చేసిన గణేష్ టిఫిన్ సెంటర్ ప్రారంభించిన తెరాస సీనియర్ నాయకుడు గౌరీష్ అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగమే అని చూడకుండా స్వయం ఉపాధి ద్వారా టిఫిన్స్ సెంటర్లు పట్టుకొని నలుగురికి ఆదర్శంగా ఉండాలని శుభాకాంక్షలు తెలిపి మొదటి దోష వేసి టిఫిన్ సెంటర్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం టిఫిన్ నిర్వాహకులు గౌరీష్ ను సన్మానించారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గణేష్ టిఫిన్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అధికారమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలి

### కేంద్ర మంత్రితో బిజెపి రాష్ట్ర నేత కొలన్ శంకర్ రెడ్డి భేటీ



రంగారెడ్డి, వార్తా మిర్రర్ : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి జెండాను ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్తపనిచేయాలని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు. ఆదివారం చేవెళ్ల పార్లమెంటు పరిధిలోని రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోనీ శంషాబాదు బేగం ఫంక్షన్ హాల్ లో బిజెపి శ్రేణులు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చేవెళ్ల పార్లమెంటు కేంద్ర పార్టీ క్లస్టర్ ఇన్చార్జి కేంద్ర పార్లమెంటు వ్యవహారాల శాఖ ప్రహ్లాద్ జోషి ని మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన బిజెపి రాష్ట్ర నేత ,మాజీ సింగిల్విండో చైర్మన్ కొల న్ శంకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారితో పార్టీ బలోపేతం సంస్థాగత నిర్మాణం పై చర్చించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ తెలంగాణలో ఎగర వేయడమే ఎజెండా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పో రెడ్డి అర్జున్ రెడ్డి ఏనుగు ప్రభాకర్ రెడ్డి ఆధార్ ల మహేష్ కుమార్ ఇతర శ్రేణులు పాల్గొన్నారు

## శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



పరకాల : వార్త మిర్రర్ : పరకాల పట్టణంలోని సుప్రసిద్ధ క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ కుంకుమేశ్వర దేవస్థానము నందు కోమళ్ల పల్లి సంపత్ కుమార్ శర్మ శైవాంగమ పండితులు ఆచర్యత్వమున శ్రీ శుభకృత నామ సంవత్సర అశ్వ యుజ శుద్ధ ప్రతివత్ సోమవారం మొదలుకొని అశ్వయుజ శుద్ధ ఏకాదశి గురువారం వరకు శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవ కార్యక్రమాలు ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉత్సవ దినములను వివిధ హెూమ తర్పణ విశ్వశాంతి లోక కళ్యాణార్థముగాను శ్రీ భవాని రాజేశ్వర దేవి రీతిగా పూజాలు నిర్వహించబడతాయని తెలిపారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవ కార్యక్రమాలలో భాగంగా ఉదయం 5 గంటలకు సుప్ర భాత సేవ ఉత్సవ అనుజ్ఞ విఘ్నేశ్వర పూజ ,పుణ్యాహవాచనము ,పంచగవ్య ప్రాసన ,దీక్షా ధరణ మృత్స గ్రహణ అంకురారోపణ, అఖండ దీప స్థాపన, మంట పార్చనా ,ప్రధాన కలశ స్థాపన ,వాస్తు పూజ, అగ్నిప్రతిష్ట, శ్రీ భవాని రాజేశ్వరి అమ్మవారికి సుగంధ పరిమళ ద్రవ్యాల తో అభిషేకము పీతదేవత ఆవరణ దేవత ఆవాహనము ,నిత్యాహికము నవరాత్రి వ్రత ప్రారం భము ,అమ్మవారికి శైలపుత్రి క్రమంలో శ్రీ స్వర్ణకవచాలంకృత దుర్గాదేవిగా అలంకరణము. కార్యక్రమాలను ఆలయ అర్చకులచె అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో కె వెంకటయ్య,ఆలయ అర్చకులు కోమళ్ల పల్లి నాగభూషణ శర్మ, మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ, ఏఎంసి చైర్మన్ బండి సారంగపాణి , మున్సిపల్ వైస్ చైర్మన్ రెగూరు విజయపాల్ రెడ్డి, కౌన్సిలర్లు, ఆలయ కమిటీ సభ్యులు, సిబ్బంది,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బహుజన రాజ్యస్థాపనే బాపూజీకి ఘననివాళి

### అందరూ ప్రత్యేక ఆహ్వానితులే



హైదరాబాద్, వార్త మిర్రర్ : కొండా లక్ష్మణ్ బాపూజీ 107వ జయంతి వేడుకను జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నటు కొండా లక్ష్మణ్ బాపూజీ 107వ జయంతి వేడుక ఉత్సవ కమిటీ –చైర్మన్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా హాజరైన రాజ్యసభ సభ్యులు , జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆహ్వాన పత్రికను విడుదల చేసారు. ఆర్ క్రిష్ణయ్య మాట్లాడుతూ అనేక మందికి ఆదర్శప్రాయుడైన , అందరివాడైన బాపూజీని నేడు ప్రభుత్వం కొందరివాడుగా చిత్రీకరిస్తున్నదని ఆరోపించారు. ప్రభుత్వ అధికారిక జయంతి కార్యక్రమాన్ని కేవలం ఒకే సామాజిక వర్గానికి పరిమితం చేయడం బీసీ లను కులాలుగా చీల్చడమేనని మండిపడ్డారు. బీసీలకు రాజకీయ రేజర్వేషన్లు కల్పిస్తూ బీసీ ముఖ్యమంత్రిని చేయడమే తమ ముందున్న కర్తవ్యమని అదే తాము బాపూజీకిచ్చే ఘన నివాళి అని పేర్కొన్నారు.. గుజ్జ సత్యం మాట్లాడుతూ 27 న ఉదయం 10 గ లకు అభినందన గ్రాండ్ హెూటల్ లో నిర్వహించే కొండా లక్ష్మణ్ బాపూజీ 107వ జయంతి వేడుకకు బిసి నేతలంతా పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ గుజ్జ కృష్ణ, ఉద్యోగ సంగం నాయకులు డా. పురుషోత్తం, బీసీ నాయకులు నీలం వెంకటేశ్, కోల జనార్దన్ గౌడ్, ఉదయ్ కుమార్ నేత, పండరినాథ్, చౌటుపల్లి సురేష్ ,మట్ట జయంతి , అనంతయ్య , వేములరామకృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.

# దళిత బాంధవుడు : ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి



నాగర్ కర్నూల్ జిల్లా, తెలకపల్లి వార్త మిర్రర్ : ఎంపీపీ కొమ్ము మధు మాట్లాడుతూ ఇటీవల నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనర్దన్ రెడ్డి పై చేస్తున్న ఆరోపణలు అసత్యం అని మర్రి జనర్దన్ రెడ్డి దళితుల పాలిట దేవుడు అని తెలకపల్లి మండల ఎంపీపీ కొమ్ము మధు సోమవారం మండల కేంద్రంలో ని ఎంపీపీ కార్యాలయం లో నిర్వహించిన విలేకర్ల సమావేశం లో మాట్లాడుతూ మండలం లో ఎక్కడ ఏమి జరిగిన ప్రతి విషయం రాజకీయం చేస్తూ కావాలని ఎమ్మెల్యే పై నిందలు వేసి ఆరోపణలు చేస్తునరాని తప్పుడు ప్రచారాలు చేయడమే లక్ష్యం గా నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యేగా గత20సంవత్సరాలు పాలనా చేసి ఏనాడూ నియోజకవర్గం అభివృద్ధి గురించి గాని దళితుల సమస్యల గురించి గాని పట్టించు కొని నాగం జనార్దన్ రెడ్డి ఈరోజు దళితులను రెచ్చగొట్టి ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారు అని పలు శాఖలకు మంత్రి గా వ్యవహరించి అభివృద్ధి ని విస్మరిచడం వలెనే ప్రజలు అతన్ని ఓడించారాని స్కాంలు చేసి ప్రజలను మోసం చేసినందుకు ఓటర్లు తగిన బుద్ధి చెప్పడం తో మతి భ్రమించినా వాడిలా ఆరోపణలు చేస్తున్నాడు మర్రి జనర్దన్ రెడ్డి చేసిన అభివృద్ధి మెడికల్ కళాశాల, అదునాతన ప్రభుత్వ పాఠశాలల ఏర్పాటు సామూహిక వివాహాలు మినిట్యాంక్ బండ్ రహదారులు విస్తరణ వంటి కార్యాక్రమాలు అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక అభం శుభం తెలియని దళితులను అడ్డుపెట్టుకొని అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఎంపీపీ అన్నారు ఇలాగే కొనసాగిస్తే ఓయూ లో జరిగిన విధంగా నాగర్ కర్నూల్ ప్రజలు మళ్ళీ గుర్తు చేస్తారని నాగం జనర్దన్ రెడ్డి ఎమ్మెల్యే గా ఉన్నపుడు దళితుల భూములు ఆక్రమించుకొని వారిపై కేసులు పెట్టించి చిత్రహింసాలకు గురించేశాడని పిడికిల్ల, తాళ్లపల్లి గ్రామాల రైతులను అడిగితే తెలుస్తుంది ఎవరు దళిత ద్రోహి అనే విషయం ప్రజలకు బాగా తెలుసనీ ఈ మధ్య కాలంలో పత్రిక లో వచ్చిన వార్త దళితుల పై పోలీసు చేసిన కేసులకు ఎమ్మెల్యే గారికి ఎలాంటి సంబంధం లేదని దళితుల పట్ల ఎమ్మెల్యే ఎప్పుడు ప్రేమతో వారికీ అండగా నిలుస్తూ అర్ధ రాత్రి అయినా ఒక ఫోన్ చేసిన వారి సమస్యలను పరిష్కారం చేస్తూ వారికీ తోడుగా ఉంటారని ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి కృషి వల్ల నియోజకవర్గం అభివృద్ధి చెందింది అని అన్నారు శత్రువునైనా క్షేమించ గల గొప్ప మనసున్న వ్యక్తి మా ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అని అన్నారు ఈ కార్యక్రమంలో తెరాస టౌన్ అధ్యక్షులు భాషమోని సత్యం మండల రైతు బంద్ అధ్యక్షులు మాధవరెడ్డి ఎంపీటీసీలు బారిగారి లక్ష్మమ్మ రెడిపాకుల రమేష్ విజయలక్ష్మి,లక్నరం సర్పంచ్ సాయిపల్లవి వట్టిపల్లి సర్పంచ్, గడ్డంపల్లి సర్పంచ్ అనంతసాగర్ సర్పంచ్ విష్ణు తెల్కపల్లి డిప్యూటీ సర్పంచ్ కృష్ణయ్య సింగిల్ విండోవైస్ చైర్మన్ యాదయ్య మండల బీసీ సెల్ అధ్యక్షులు నర్సింహా నాయకులు ఆలేరు శ్రీను పెద్దపల్లి బంగారయ్య బారిగారి సురేష్ భీమ్ పాగా మల్లేష్ రెడ్డపాకుల బాబు తదితరులు పాల్గొన్నారు

## భూపేష్ గుప్తా నగర్ లో శ్రీ శ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రి దుర్గామాత వేడుకలు



హస్తినాపురం సెప్టెంబర్ 26 వార్త మిర్రర్ : హస్తినాపురం డివిజన్లోని భూపేష్ గుప్తా నగర్ లో శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం లో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవ వేడుకలు తొలి రోజు అమ్మవారు నీ బాలా త్రిపుర సుందరి అలంకరణతో అర్చకులచే పూజలు నిర్వహిం చడం జరిగినది అమ్మవారి భక్తులు ప్రతి ఒక్కరూ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీ స్సులు పొందాలని ఆలయ ఆలయ కమిటీ చైర్మన్ నారగోని శ్రీనివాస్ యాదవ్ భక్తులను కోరారు దుర్గాదేవి నవరాత్రుల వేళలో అమ్మవారిని ఆరాధించడం వల్ల తమ ఇంటి శ్రేయస్సు, సంపద పెరుగుతుందని అమ్మవారి ఆశీస్సులు ప్రతి కుటుంబం పై ఎల్లప్పుడూ ఉంటాయని అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు తీసుకోవాలని తొమ్మిది రోజులు అమ్మవారు రోజు ఒక అలంకరణలతో దర్శనం ఇస్తారని భూపేష్ గుప్తా నగర్ భక్తులందరూ అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు తీసుకోవాలని ఆలయ కమిటీ చైర్మన్ నారగోని శ్రీనివాస్ యాదవ్ కోరారు

# ఉచిత రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, నోటి క్యాన్సర్ ముందస్తు నిర్ధారణ పరీక్షలు

**కెపి హెచ్ బి 3వ ఫేస్ రమ్య గ్రౌండ్ లో**

**కట్టా నరసింగరావు రమ్య గ్రౌండ్**

**శ్రీ శివశక్తి కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు**

వార్త మిర్రర్ సెప్టెంబర్ 26 కూకట్పల్లి : రమ్యా గ్రౌండ్ శ్రీ శివశక్తి కల్చరల్ అసోసియేషన్ మరియు లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సనాతన, సనాతన మహతి సంయుక్త ఆధ్వర్యములో ఎం ఎన్ జే క్యాన్సర్ హాస్పిటల్ వారి సౌజన్యముతో కెపి హెచ్ బి 3వ ఫేస్ రమ్య గ్రౌండ్ లో 28/09/2022 బుధవారము ఉదయం 9.00 గంటల నుంచి 3.00 గంటల వరకు ఉచితముగా మహిళలకు రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, నోటి క్యాన్సర్ ముందస్తు నిర్ధారణ పరీక్షలు చేయబడును. కావున కాలనీవాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచు కోగలరని కోరుచున్నాము. మన కేపీహెచ్బీ కాలనీలో ఎక్కువగా పేదవారు నివసిస్తూ ఉంటారని, ఇలాంటి జబ్బులు వచ్చినట్లయితే ప్రైవేట్ హాస్పిటల్స్ కి వెళ్లి అప్పులు చేసి ఎక్కువ డబ్బులు ఖర్చు పెట్టి పరీక్షలు చేయించుకుంటూ బాధపడుతూ ఉన్నారనీ, వారి బాధలను చూసి ఎం ఎన్ జే క్యాన్సర్ హాస్పిటల్స్ యాజమాన్యం వారిని సంప్రదించి వారి చేత మన రమ్య గ్రౌండ్ లో ఉచితముగా ఈ క్యాంపును ఏర్పాటు చేయడం జరిగిందని, కాలనీలో నివసించే వారికి ఎవరికైనా ఇలాంటి జబ్బులు ఉన్నట్లయితే వచ్చి పరీక్షలు చేయించుకోవాలని అన్నారు కట్టా నరసింగరావు

**రమ్య గ్రౌండ్**

**శ్రీ శివశక్తి కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు.**

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038